GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

T MEDIA

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

Spot Speed NEWS

T MEDIA

న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ

రి.నెం. 100/2020

APGVB రోడ్, మామిళ్లగూడెం, ఖమ్మం. సెల్ : 8919710365

మా సేవలు : ఉపన్యాసాలకు పాయింట్లు, ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజ్ మేకింగ్

Please Subscribe : tmedia.net.in

సంపుటి : 7 | సంచిక : 189 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 30-12-2024 | పేజీలు : 3

# నిర్ణయాలు ఘనం.. ఆచరణలో శూన్యం

- పదేళ్లలో 55 ఎన్నికలు, 40 ఓటమిలు
- కాంగ్రెస్ లో సి డబ్ల్యు సి నిర్ణయాత్మక విభాగం

**టి మీడియా,డిసెంబర్ 29,ఢిల్లీ బ్యూరో:**
కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆ పార్టీలో అత్యున్నత నిర్ణయాత్మక విభాగం. అందులో తీసుకున్న నిర్ణయాలు పార్టీ నాయకత్వం నుంచి కార్యకర్తల వరకు శిరోధార్యం. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కొన్ని ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలకు ఆమోదముద్ర వేసేది కూడా ఈ వర్కింగ్ కమిటీయే. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సైతం తొలుత సి డబ్ల్యు సి లో తీర్మానం పెట్టి, ఏకగ్రీవంగా ఆమోదించిన తర్వాతనే ప్రభుత్వపరంగా అడుగులు పడ్డాయి. అలాంటి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలు నేడు ప్రహసనంగా మారిపోయాయి. తాజాగా కర్ణాటకలో బెళగావిలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం నిర్వహించింది. ఇందులో కాంగ్రెస్ పార్టీని పునాదుల నుంచి పునరుద్ధరించాలని తీర్మానించింది. ప్రారంభోపన్యాసంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ 2025 సంవత్సరం కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే సంవత్సరం అని సూత్రీకరించారు. 2025లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ పార్టీ నిర్మాణంపై శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని కూడా చెప్పారు. కార్యకర్తలను క్షేత్రస్థాయిలో చురుగ్గా ఉంచేందుకు పార్టీ సంవిధాన్ యాత్రను ప్రారంభించనుంది. అయితే, సీడబ్ల్యూసీ సమావేశంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని నిర్ణయం తీసుకోవడం ఇదే తొలిసారి కాదు. కాంగ్రెస్ సారథ్యంలోని యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ పాలన 2014లో ముగిసిన తర్వాత కాంగ్రెస్ ఇప్పటి వరకు 24 సి డబ్ల్యు సి సమావేశాలు నిర్వహించింది. ఈ పదేళ్లలో ఆ పార్టీ 40కి పైగా ఎన్నికల్లో ఓటమిపాలైంది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి తర్వాత మే నెలలో ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం 24 సీడబ్ల్యూసీ సమావేశాలు జరిగాయి. 2014 మే తర్వాత అదే ఏడాది నవంబర్‌లో సి డబ్ల్యు సి సమావేశం జరిగింది. 2015లో 2, (జనవరి, సెప్టెంబర్), 2016లో 2 (ఏప్రిల్, నవంబర్), 2017లో 2 (నవంబర్, డిసెంబర్), 2018లో 3 (జూలై, ఆగస్టు, అక్టోబర్), 2019లో 3 (మార్చి, మే, ఆగస్టు) సమావేశాలు జరిగాయి. 2020లో ఆగస్టు నెలలో %జఔజ% సమావేశం జరిగింది. కరోనా మహమ్మారి, కోవిడ్-19 ఆంక్షల నేపథ్యంలో ఈ సమావేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ విధానంలో నిర్వహించింది. 2021 ఏప్రిల్, అక్టోబర్ నెలల్లో వర్కింగ్ కమిటీ సమావేశమైంది. 2022లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ రెండు సమావేశాలు జరిగాయి, ఒకటి మార్చిలో మరియు మరొకటి ఆగస్టులో జరిగింది. 2023లో కూడా రెండు సమావేశాలు జరిగాయి. 2024లో ఇప్పటివరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మొత్తం 4 పర్యాయాలు సమావేశమైంది.

**సమావేశాల్లో ఏం జరిగింది?**
మే 2014 సమావేశంలో, ఓటమిని సమీక్షించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఆ మేరకు %ూఖ% ఆంటోనీ అధ్యక్షతన ఒక కమిటీని కూడా ఏర్పాటైంది. కానీ ఆ కమిటీ నివేదికను బహిర్గతం చేయలేదు. అందులో పొందుపర్చిన సూచనలు, సిఫార్సులను అమలు చేయడానికి కూడా ఎటువంటి చొరవ తీసుకోలేదు. ఆంటోనీ కమిటీ తన నివేదికలో సంస్థాగతంగా భారీ మార్పుల గురించి ప్రస్తావించింది. 2018లో వార్ధాలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కొత్త వ్యూహాలతో రంగంలోకి దిగాలని చెప్పారు. 2019లో ఓటమి తర్వాత కూడా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఇదే తరహా చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలు ఇప్పుడు పార్టీని బలోపేతం చేయడం గురించి ఆలోచించాలని అన్నారు. గాంధీ కుటుంబం నుంచి పార్టీ సారథ్య బాధ్యతలను ఇప్పుడు ఎవరూ చేపట్టరని కూడా ఆయన ప్రకటించారు. మార్చి 2022 సమావేశంలో కూడా పార్టీ సంస్థాగత నిర్మాణమే ప్రధాన ఎజెండా అయింది. పార్టీని పునరుద్ధరించేందుకు మేధోమథన శిబిరం నిర్వహించాలని కూడా నిర్ణయించింది. ఆ ఏడాది మే 2022లో రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో శిబిరాన్ని ఏర్పాటైంది. ఉదయ్‌పూర్‌లో పార్టీ బలోపేతం చేయడానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు చర్చించి కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. కానీ నేటి వరకు ఏ ఒక్క నిర్ణయం అమలు కాలేదు.



**పదేళ్లలో 55 ఎన్నికలు, 40 ఎన్నికల్లో ఓటమి**
గత పదేళ్లలో దేశంలో 2 పర్యాయాలు లోక్‌సభకు ఎన్నికలు జరగ్గా, 53 అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. వీటిలో 28 రాష్ట్రాలు మరియు 2 కేంద్రపాలిత ప్రాంతాల అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. కాంగ్రెస్ 2 లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోగా, 40కి పైగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిని చవిచూసింది. కొన్ని రాష్ట్రాల్లో గెలుపొందినప్పటికీ.. అది కాంగ్రెస్ ఘనత కాదని, అప్పటి వరకు అధికారంలో ఉన్న పార్టీలపై ఏర్పడ్డ వ్యతిరేకత, మరో ప్రత్యామ్నాయం లేకపోవడమే కాంగ్రెస్ పార్టీని గెలిపించిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అలాగే గెలిచినవాటిలో 2017లో పంజాబ్, 2018లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, 2022లో హిమాచల్ ప్రదేశ్, 2023లో కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలున్నాయి. ఈ రాష్ట్రాల్లో సొంతంగా కాంగ్రెస్ విజయం సాధించింది. కూటమిగా మిత్రపక్షాలతో కలిసి జార?ండ్‌లో రెండుసార్లు, తమిళనాడులో ఒకసారి, మహారాష్ట్రలో కొన్నాళ్లు కాంగ్రెస్ అధికారాన్ని చేపట్టింది. మహారాష్ట్రలో మూడుసార్లు, హర్యానాలో మూడుసార్లు, ఢిల్లీలో మూడుసార్లు కాంగ్రెస్ ఎన్నికల్లో ఓడిపోయింది. యూపీ, బీహార్, బెంగాల్ సహా 12 రాష్ట్రాల్లో ఆ పార్టీ రెండుసార్లు ఓటమి చవిచూసింది.

# మహా కుంభమేళాకు ముస్తాబవుతున్న అయోధ్య

## అప్పుడే హెూటళ్లు ఫుల్

**టి మీడియా, డిసెంబర్ 29, అయోధ్య :**
మహా కుంభమేళా కోసం అయోధ్య నగరం ముస్తాబవుతోంది. వచ్చే ఏడాది రామమందిరం ప్రారంభోత్సవం తర్వాత తొలిసారి మహా కుంభమేళా జరుగుతుండడం వల్ల అయోధ్యను అందంగా తీర్చిదిద్దుతున్నారు. నూతన ఏడాదిలోకి అడుగుపెట్టడం, బాల రాముడు కొలువుదీరి సంవత్సరం పూర్తి కావొస్తుండటంతో పెద్దసంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశాలు ఉంది. అందుకే ఎలాంటి నిర్వహణ లోపాలు తలెత్తకుండా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. నూతన ఏడాది, మహా కుంభమేళా పురస్కరించుకొని అయోధ్య నగరం అందంగా ముస్తాబవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 44 రోజుల పాటు ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరిగే మహా కుంభమేళా కోసం అక్కడి ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ కుంభమేళాకు కోట్ల మంది ప్రజలు తరలిరానున్నారు. కుంభమేళాకు వచ్చిన ప్రజలు అయోధ్య బాలరాముడి దర్శనానికి వచ్చే అవకాశాలు ఉన్నాయి. రామమందిర ప్రారంభోత్సవం తర్వాత తొలిసారి కుంభమేళా జరుగుతుండడం వల్ల అయోధ్యలోనూ ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అదే సమయంలో నూతన ఏడాదిలోకి అడుగుపెట్టడం., బాలరాముడు కొలువుదీరి సంవత్సరం పూర్తి కావొస్తుండటంతో అయోధ్యకు భారీగా భక్తులు తరలి రానున్నారు. దీంతో ఎలాంటి నిర్వహణ లోపాలు తలెత్తకుండా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. అయోధ్య రామ మందిర దర్శన వేళలు పెంచుతూ రామ జన్మభూమి తీర్థ క్షేత్రట్రస్ట్ నిర్ణయం తీసుకుంది.





**అయోధ్య నగర అలంకరణ**
అయోధ్య నగర వీధులను రాముని చిత్రాలతో అందంగా అలంకరిస్తున్నారు. రామ చరిత మానస్‌ను గోడలపై రూపొందించారు. గుప్తర్ ఘాట్ నుంచి కొత్త ఘాట్ వరకు రామాయణ ఇతివృత్తాలను గోడలపై చిత్రాల రూపంలో రూపొందిస్తున్నారు. రాత్రి వేళలో కూడా కనిపించేలా వాటికి విద్యుత్ దీపాలను అమర్చారు. అయోధ్యకు తరలివచ్చే భక్తుల కోసం మంచి నీటి సదుపాయన్ని ఏర్పాటు చేశారు.

అలాగే అయోధ్యలోని సూరజ్‌కుండ్‌లో లేజర్ షోను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కుంభమేళా జరుగుతోన్న అన్ని రోజులు లేజర్ షో జరుగుతుందని చెప్పారు. రామాయణ చరిత్రను హిందీ, ఇంగ్లీషు భాషలలో వీడియోల రూపంలో ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు. కుంభమేళా కోసం వచ్చే విదేశీయులు కోసం ఆంగ్ల భాషలో ప్రదర్శించనున్నట్లు చెప్పారు.

**హెూటళ్లు ఫుల్!**
కొత్త సంవత్సరం వేళ అయోధ్య నగరం పర్యటకులతో కళకళలాడనుంది. నూతన ఏడాది వేళ పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే హెూటల్ గదులన్నీ ముందుగానే బుక్ అయినట్లు అధికారులు తెలిపారు. భక్తులకు స్వాగతం పలికేందుకు అంతా సిద్ధంగా ఉందని జనవరి 15 వరకు హెూటల్ గదులన్నీ ముందుగానే బుక్ అయినట్లు స్థానిక హెూటల్ యజమానులు చెబుతున్నారు. చాలా తక్కువ సంఖ్యలో మాత్రమే గదుల లభ్యత ఉందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

ఇదే అదనుగా కొందరు హెూటళ్ల యజమానులు ఒక్కరోజుకు10వేల రూపాయలు వరకు వసూలు చేస్తున్నట్లు వెల్లడించాయి. రాముడి ఆలయం, హనుమాన్‌గఢి, లతాచౌక్, గుప్తర్ ఘాట్, సూరజ్‌కుండ్, ఇతర ప్రఖ్యాత స్థలాల వద్ద భారీగా భద్రతా ఏర్పాటు చేసినట్లు అయోధ్య పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

**పెరగనున్న డిమాండ్**
మరోవైపు నూతన ఏడాది వస్తున్న వేళ అయోధ్యలో పువ్వులకు గిరాకీ పెరుగుతోంది. జనవరి మూడో తేదీ వరకు పూలకు గిరాకీ ఉండే అవకాశం ఉందని పూలు అమ్మేవాళ్లు చెబుతున్నారు. కొత్త ఏడాది వేళ దేశ నలుమూల నుంచి రాముడి దర్శనానికి భక్తులు రానున్న నేపథ్యంలో పువ్వులకు డిమాండ్ పెరుగుతున్నట్లు చెప్పారు. ప్రధానంగా బంతి పూలు, చామంతి పూలు, గులాబీ పువ్వులకు మంచి గిరాకీ ఉందని తెలిపారు.

# సంక్రాంతికే రైతు భరోసా..

## కేబినెట్ సబ్ కమిటీ విధివిధానాలపై మరోసారి భేటీ

**టి మీడియా, డిసెంబర్ 29, హైదరాబాద్ బ్యూరో:**
రైతు భరోసాపై తెలంగాణ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. సంక్రాంతికి రైతుభరోసా నిధులు విడుదల చేస్తామని ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటించిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. ఆ దిశగా స్పీడ్ పెంచుతోంది. దానిలో భాగంగానే.. రైతు భరోసాపై చర్చించేందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ మరోసారి సమావేశమైంది. సచివాలయంలో జరిగిన ఈ భేటీకి సబ్ కమిటీ సభ్యులు శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహా వ్యవసాయ శాఖ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా.. రైతు భరోసా విధివిధానాలపై కేబినెట్ సబ్‌కమిటీ గంటన్నరపాటు చర్చించింది. సంక్రాంతికే రైతు భరోసా ఇవ్వాలని మంత్రి వర్గం సబ్ కమిటీ సమావేశంలో తీర్మానం చేసింది. అయితే.. రైతు భరోసా విధివిధానాలపై మరోసారి భేటీ కావాలని సబ్ కమిటీ నిర్ణయించింది..అయితే.. సాగు భూమికే రైతు భరోసా ఇవ్వాలనే యోచనలో ఉన్న రేవంత్ సర్కార్.. ఎన్ని ఎకరాల వరకు అమలు చేయాలనే విషయంపై మాత్రం క్లారిటీకి రాలేకపోతోంది. ఈ క్రమంలోనే.. మరోసారి సమావేశమై రైతు భరోసాపై నిర్ణయం తీసుకోవాలని కేబినెట్ సబ్‌కమిటీ డిసైడ్ అయింది. అయితే..



టాక్స్ పేయర్స్, ప్రభుత్వ ఉద్యోగులను రైతు భరోసా అనర్హులుగా ప్రకటించాలని సూచనప్రాయంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీనిపై ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది..ఇక.. సంక్రాంతికి రైతు భరోసా ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఫిక్స్ అయింది. ఈ క్రమంలోనే.. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలని, ఎవరికి ఇవ్వొద్దనే దానిపై ఫోకస్ పెట్టింది. గూగుల్ డేటా, శాటిలైట్ ఆధారంగా సాగు విస్తీర్ణం లెక్కించేందుకు పలు కంపెనీల నుంచి డేటా సేకరిస్తోంది. తాజాగా.. డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ భేటీ అయింది. అయితే.. మరోసారి సమావేశం కావాలని డిసైడ్ అయిన నేపథ్యంలో రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ ఎలాంటి రిపోర్ట్ ఇస్తుందనేది ఆసక్తి రేపుతోంది.



# గోడను ఢీకొట్టి పేలిపోయిన విమానం

## 179 మంది మృతి

### ల్యాండింగ్ గేర్ వైఫల్యమే కారణం!


**టి మీడియా, డిసెంబర్ 29, ముయాన్ :**
దక్షిణ కొరియా ముయాన్‌లో జెజూ ఎయిర్‌లైన్స్‌కు చెందిన 7%జ%2216 విమానం ఘోర ప్రమాదానికి గురైంది. ఘటనా సమయంలో విమానంలో మొత్తం 181 మంది ఉండగా, ఇద్దరు విమాన సిబ్బంది మినహా మిగిలిన 179 మంది ప్రాణాలు కోల్పోయారు. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. విమానాశ్రయంలోని రన్‌వేపై ల్యాండ్ అవుతుండగా ముందు ల్యాండింగ్ గేర్‌లో సాంకేతిక సమస్య తలెత్తి చక్రం తెరుచుకోలేదు. దీంతో రన్‌వేపై విమానం రాసుకుంటూ

మిగతా 3లో..

# ప్రభుత్వ విద్య సంస్థల్లో షాఫ్ట్ స్కిల్స్

## సీఎం రేవంత్ రెడ్డి సూచన

**టీ మీడియా,డిసెంబర్ 29,రంగారెడ్డి :**
ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో చదువుతోన్న విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సాఫ్ట్ స్కిల్స్ నేర్పించే దిశగా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని కన్హాగ్రామంలోని కన్హాశాంతివనాన్నిసందర్శించిన ముఖ్యమంత్రి గారు అక్కడ చిన్నారులు, విద్యార్థులకు నేర్పించే సాఫ్ట్ స్కిల్స్ కు సంబంధించివివరాలను అడిగితెలుసుకున్నారు. కళ్లకు గంతలు కట్టుకుని రంగులను గుర్తించడం, పదాలను చదవడం వంటి స్కిల్స్ ను ప్రదర్శించిన అక్కడి విద్యార్థులను ముఖ్యమంత్రి గారు అభినందించారు. కన్హా శాంతి వనం నిర్వాహకులు, శ్రీ రామ్ చంద్ర మిషన్ అధ్యక్షులు, హార్ట్ ఫుల్ నెస్ గ్లోబల్ గైడ్, ఆధ్యాత్మికవేత్త గౌరవ కమలేష్ పటేల్ (దాజీ) గారు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్వాగతం పలికి వనమంతా తిప్పిచూపించారు. కన్హా శాంతివనం ఆవరణలోని ట్రీ కన్జర్వేషన్ సెంటర్ లో వివిధ రకాల వంగడాల అభివృద్ధి, మొక్కల పెంపకానికి సంబంధించిన విధానాలను శాంతి వనం నిర్వాహకులు సీఎం కి వివరించారు. శాంతి వనంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెయిన్ ఫారెస్ట్ ను, మెడిటేషన్ సెంటర్ హాలును సందర్శించిన సీఎం అక్కడ ఒక మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలోసీఎంసలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు , ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్ ,కాలేయాదయ్య ,ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో చిక్కుముళ్లు

## స్థలం దస్తావేజులు అడుగుతున్నారు ఇప్పటికిప్పుడు అంటే ఎలా

**టి మీడియా, డిసెంబర్ 29, హైదరాబాద్ బ్యూరో:**
సర్వే వేళ వెల్లువెత్తుతున్న ప్రశ్నలు – సమాధానం చెప్పలేక సతమతమవుతున్న సర్వేయర్లు – మరి సమస్యలకు : ఇందిరమ్మ ఇళ్ల పథకం దరఖాస్తుల సర్వే కొనసాగుతోంది. ప్రజాపాలన గ్రామ సభల సందర్భంలో సంక్షేమ పథకాల లబ్ధి కోసం అర్జీలను స్వీకరించిన విషయం తెలిసిందే. ఇందులోనే సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకుంటే రూ.5 లక్షల ఆర్థికసాయం, స్థలం లేని వారికి ఇంటి స్థలంతో పాటు నిర్మించి ఇచ్చే పథకం ఉన్నాయి. దీన్ని ఎంచుకున్న వారి వివరాలను ఇటీవల అందుబాటులోకి తెచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్‌లో నమోదు చేస్తున్నారు. ఆ డేటా ఆధారంగా ప్రభుత్వ సిబ్బంది క్షేత్రస్థాయిలో సర్వే చేస్తూ వివరాలను పరిశీలించి, అర్జీదారు, స్థలం, దస్తావేజులు, ఫొటోలు తీసి యాప్‌లో నమోదు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రజల నుంచి పలు సందేహాలు, ప్రశ్నలు ఎదురవుతున్నాయి. వాటిని నివృత్తి చేయటంలో సిబ్బంది విఫలమవుతున్నారు. అడిగిన ప్రశ్నలకు ఏం సమాధానం చెప్పాలో తెలియక సతమతమవుతున్నారు. ప్రజాపాలన సభల్లో దరఖాస్తులు స్వీకరించి దాదాపు సంవత్సరం కావొస్తుంది. అప్పట్లో తెల్లరేషన్ కార్డు ఉన్నవారికి పథకాలు అనడంతో కొందరు సొంతంగా ఖళీ స్థలం ఉన్నా ఇంటి పథకానికి అప్లై చేయలేదు. ఇప్పుడేమో రేషన్‌కార్డు లేకున్నా ప్రభుత్వ పథకాలకు అర్హులే అంటున్నారు. కానీ ఇప్పుడు దరఖాస్తు చేద్దామంటే వీలు కాదంటున్నారు. గతంలో పెట్టుకున్న అర్జీల వివరాలు యాప్‌లో పొందుపర్చామని, ప్రస్తుతం వాటిని మాత్రమే సర్వే చేస్తున్నామని సిబ్బంది సమాధానం ఇస్తున్నారు.



**ఇప్పటికిప్పుడు అంటే ఎలా**
దంపతులిద్దరు జిల్లా కేంద్రంలో అద్దింట్లో ఉంటూ చిన్న పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. వీరు ప్రజాపాలనలో ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరికి సొంతంగా ఖాళీ స్థలం ఉందని వివరాల్లో రాశారు. కానీ సర్వే సందర్భంలో స్థలం దస్తావేజులు అడుగుతున్నారు. పుట్టింటివారు ఉన్న దాంట్లో ఒక్కపక్కగా ఉన్న వంద, నూటయాభై చదరపు గజాలు పసుపు కుంకుమల కింద ఇస్తారు, వీటికి పత్రాలు రాసుకోరు అని సర్వేయర్లకు చెప్పగా, వారు పెద్దమనుషుల సమక్షంలో రాసుకున్న పత్రాలైనా తీసుకురావాలని అంటున్నారు. ఇప్పటికిప్పుడు రాయించుకుని రావడం అంటే ఇబ్బందేనని అర్జీదారులు వాపోతున్నారు. సర్వే ప్రక్రియకు ఆటంకంగా మారటంతో సిబ్బంది స్థలం లేదని వివరాలు నమోదు చేస్తున్నట్లుగా ఫిర్యాదులందుతున్నాయి.

ప్రజలకు ఎలా తెలిసేది
నిజామాబాద్‌లో ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటున్న కుటుంబానికి కామారెడ్డి జిల్లాలో స్థలం ఉంది. వీరు ప్రజాపాలన దరఖాస్తు నిజామాబాద్‌లోని అద్దెంటి చిరునామాతో పెట్టారు. సర్వే సిబ్బంది ఇక్కడ ఇంటి వద్ద మహిళను ఫొటో, పక్క జిల్లాలో ఉన్న స్థలం దస్తావేజులు ఫొటో తీసి యాప్‌లో పొందుపర్చారు. కానీ, స్థలం వద్ద మహిళను నిల్చోబెట్టి ఫొటో తీసి పొందుపర్చాలనేది నిబంధన. జీపీఆర్ఎస్ ప్రకారం ఆ స్థలంలో ఇల్లు నిర్మిస్తేనే బిల్లు ఇస్తారని తెలిపారు. కానీ సర్వే సిబ్బంది పక్క జిల్లాలో ఖాళీ స్థలం వద్ద ఫొటో దిగాలి అన్న విషయం చెప్పటం లేదు. ఇలాంటి దరఖాస్తులను స్థలం ఉన్న జిల్లాకు బదిలీ చేయాలని సూచించినా సర్వేయర్లు చేయటం లేదు. ఈ అర్జీదారుల భవిత్యం ఏంటనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. కనీసం పరిశీలించరా : మహిళల పేరిట లబ్ధి చేకూర్చేలా ప్రకటన చేశారు. ఈ సందర్భంలో వృద్ధురాలైన తల్లి పేరిట రేషన్ కార్డు ఉన్నవారు ఆమెతోనే దరఖాస్తు పెట్టించారు. ఇలా అర్జీ పెట్టుకున్న వారు మరణించి ఘటనల్లో ఆ దరఖాస్తును యాప్‌లో కుటుంబ సభ్యుల పేరు మీదకు మార్చటం లేదు. కనీసం పరిశీలించడం లేదుకూడా.

ఇందిరమ్మ పథకం యాప్‌లోని వివరాల ద్వారా సర్వే చేపడుతున్న సందర్భంలో తలెత్తుతున్న సమస్యలపై సమీక్షించేందుకు 30న తేదీన రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. దృశ్యమాధ్యమం ద్వారా జరిగే సమావేశంలో ఏ జిల్లా సిబ్బంది ఆ జిల్లా నుంచే ఈ సమావేశంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు చర్చకు వచ్చే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. ఇలాంటి విషయాలను పర్యవేక్షఇంచేందుకే ప్రభుత్వం గృహనిర్మాణ శాఖను పునరిద్ధరించింది.




# 4న థియేటర్ నిర్వహణను మైత్రీ మూవీస్ తీసుకుంది

- పోలీసుల నోటీసులకు సమాధానం యాజమాన్యం

**టి మీడియా, డిసెంబర్ 29, హైదరాబాద్ బ్యూరో :**
ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సంధ్య థియేటర్ వద్ద పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి థియేటర్ మేనేజ్?మెంట్?కు పోలీసులు నోటీసులను ఇచ్చారు. సంధ్య థియేటర్‌కు అన్ని అనుమతులు ఉన్నాయని పేర్కొంటూ పోలీసులు ఇచ్చిన నోటీసులకు థియేటర్ యాజమాన్యం సమాధానం పంపింది. డిసెంబరు 4న పుష్ప-2 ప్రీమియర్ షోకు 80 మంది థియేటర్ సిబ్బంది విధుల్లో ఉన్నారని పోలీసులకు ఇచ్చిన సమాధానంలో తెలిపింది. డిసెంబరు 4, 5న సినిమా థియేటర్ నిర్వహణను మైత్రీ మూవీ మేకర్స్ తీసుకుందని తెలిపింది. సినిమాల రిలీజ్?లకు గతంలోనూ హీరోలు థియేటర్?నకు వచ్చినట్లుగా వివరించింది. సంధ్య థియేటర్‌లో కార్లు, బైక్‌లకు ప్రత్యేక పార్కింగ్ ఉందని సంధ్య థియేటర్? యాజమాన్యం అని తెలిపింది. ఈ మేరకు ఈ వివరాలన్నింటితో కూడిన 6 పేజీల లేఖను సంధ్య థియేటర్ యాజమాన్యం పోలీసులకు పంపింది.

# ఆర్టీసీ పదవీ విరమణ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరించిన శ్రీధర్

**టీ మీడియా, డిసెంబర్ 29, వనపర్తి బ్యూరో :**
తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం యందు నూతన సంవత్సరం 2025 కు సంబంధించిన డైరీ ఆవిష్కరణ జిల్లా గౌరవ అధ్యక్షులు వాకిటి శ్రీధర్ మాజీ మున్సిపల్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వనపర్తి వీరి చేతుల మీదుగా డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రెటరీ కే సత్యన్నా చారి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో రెగ్యులర్ ఎంప్లాయిస్ వారికి యూనియన్ అంటూ లేకుండా పోయింది. ఇటువంటి తరుణంలో 2002 లో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఏర్పాటు చేయడమైనది. ఇట్టి సంఘంలో గౌరవ అధ్యక్షులుగా ఉండడం నాకు చాలా గర్వ కారణంగా ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 వేల మంది విశ్రాంత ఉద్యోగులు ఉన్నారు. మరి ఆర్టీసీ ఉద్యోగులకు పెన్షన్స్ సౌకర్యం లేదు మరి ఇట్టి దానిపై నేషనల్ కమిటీ వారు ఏడు సంవత్సరాల నుండి అనేక కార్పొరేషన్ల వారికి అందులో ఆర్టీసీ వారికి పెన్షన్ లేని కారణంగా అనేక పోరాటాలు కేంద్ర ప్రభుత్వంపై చేస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు కార్మికులకు కనీస పెన్షన్ రూపాయలు 7500, ప్లస్ డిఏ , భార్యాభర్తలు ఇరువురికి వైద్య సదుపాయం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా ఇవ్వాలని తీర్పునిచ్చినది. ఇట్టి తీర్పును కేంద్ర ప్రభుత్వం అమలు చేయాల్సింది ఇప్పటి వరకు చేయలేదు. అనేక దఫాలుగా భారత ఎన్ఎసి అధ్యక్షులు అశోక్ రావత్ ఢిల్లీలో పోరాటాలు అంగర్ స్ట్రైకులు రిలే అండర్నాయికులు చేస్తున్నారు. ప్రస్తుతం కేంద్ర కార్మిక శాఖ మంత్రి, ఆర్థిక శాఖ మంత్రి దీనిపై స్పందించి విశ్రాంత ఉద్యోగుల మా చిన్న కోరికలను మన్నించి నెరవేరుస్తామని హామీ ఇచ్చినారు. మరి అదే విధంగా రాష్ట్ర విషయానికి వస్తే ఆర్టీసీలో పనిచేసి రిటైర్ అయిన వారికి బస్సుల్లో ఉచిత ప్రయాణం అప్ టు డీలక్స్ స్థాయి వరకు అంతర్ రాష్ట్రాల వరకు ఉచిత ప్రయాణాన్ని అమలు చేసుకోవడం జరిగింది. అదేవిధంగా వైద్య సదుపాయం తార్నాక ఆర్టీసీ ఆసుపత్రిలో భార్యాభర్తల ఇరువురికి 4 లక్షల రూపాయల వరకు వైద్య సదుపాయం అందిస్తున్నారు. మరి ఇట్టి నాలుగు లక్షల రూపాయలను ఎనిమిది లక్షల కుగా పెంచాలని అనేక దఫాలు యాజమాన్యం దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించి మా యొక్క ఈ చిన్న కోరికను మన్నిస్తామని ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ హామీ ఇచ్చినారు. అదేవిధంగా సూపర్ లగ్జరీ స్థాయి వరకు ఉచిత ప్రయాణాన్ని మాకు కలిగించాలని కోరారు. చాలా మంది ఇల్లు లేని కార్మికులు ఉన్నారు. వారికి ఇందిరమ్మ ఇల్లు దీంతో పాటు పెన్షన్ సౌకర్యం, వైట్ రేషన్ కార్డు అందరికీ విశ్రాంత ఉద్యోగులకు అందించాలని కోరారు. ఇట్టి సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ సంఘం అంటే ఒక ఆలోచన సంఘం అంటే ఒక అవగాహన సంఘం అంటే ఒక సిద్ధాంతం సంఘం అంటే ఒక చైతన్యం సంఘం అంటే ఒక స్వేచ్ఛావాదం సంఘం అంటే ఒకరిని ప్రశ్నించడం సంఘం అంటే ఒక పోరాటం ఒక ఆసరా ఒక నమ్మకం ఒక అండ ఒక విశ్వాసం ఒక ఆత్మగౌరవం ఒకే భావజాలం ఒకే సమానత్వం ఒకే మార్పు అని కార్మికుల పక్షాన ఏ సమస్య వచ్చినా తను ముందుండి మీ న్యాయమైన కోరికలను తీర్చుటకు నా వంతు కృషి చేస్తానని పార్టీలకు అతీతంగా వెళ్లి మీ సమస్యలపై మాట్లాడుతానని వారు తెలియజేసినారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి, జనరల్ సెక్రెటరీ ఆర్ అంజయ్య, కోశాధికారి ఉపేందర్, ఒక బోర్డు నెంబర్ సలీం, సత్యనారాయణ గౌడ్, ఎమ్మెస్ గౌడు ,గోపాల్ రెడ్డి , స్వామి గౌడ్, ఆర్ సత్యారెడ్డి, కేఎస్ ఎన్ చారి బివి రావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయంగా చేసిన సందర్భంగా రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రెటరీ కే సత్యన్నా చారి ధన్యవాదములు తెలిపారు.





# కాలేజీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 29, వనపర్తి బ్యూరో :**
హైదరాబాద్ అబిడ్స్ లో ఉన్న రాజ్ బహద్దూర్ వెంకట్రాం రెడ్డి కళాశాలలో చదువు తున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి , బీజేపీ శాసన సభ పక్ష నాయకుడు మహేశ్వర్ రెడ్డి , ఎమ్మెల్యేలు భూపతి రెడ్డి , టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థి దశలో ఉన్న పాత జ్ఞాపకాలను పంచుకున్నారు.

# జిల్లా ముఖచిత్ర క్యాలెండర్ ఆవిష్కరణ

- అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు

**టీ మీడియా,డిసెంబర్ 29, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలో గత రెండు రోజులుగా అఖిలపక్ష ఐక్యవేదిక రూపొందించిన వనపర్తి జిల్లా ముఖచిత్ర క్యాలెండర్ ను కార్మిక, ఉద్యోగ, వివిధ రంగాల వారు పలుదాఫాలుగా ఆవిష్కరిస్తున్నారు. ఈ ఆవిష్కరణ పత్రికల ద్వారా సోషల్ మీడియా ద్వారా చూసిన వెంటనే మాకు కావాలంటూ పిలిపించుకున్న వివిధ పాఠశాల అధ్యాపకులు క్యాలెండర్ ను ఆవిష్కరిస్తూ, వారు తెలిపిన విషయాలు. విద్యార్థులకు తమ పిల్లలకు చెప్పడానికి చరిత్ర ఒకటి ఉండాలి దాంట్లో అగ్ర భాగం ఈ ఐక్యవేదిక రూపొందించిన ముఖచిత్ర క్యాలెండర్లో ఉందని దీని ద్వారా విద్యార్థులకు చక్కటి అవగాహన ఏర్పడుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు, ఉపాధ్యాయులు, కార్మిక సంఘాలు, డాక్టర్లు, వాకింగ్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# మందిరం ఎరుగని దేవుడు

- రాజా బహదూర్ వెంకట్ రామిరెడ్డి
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 29, వనపర్తి బ్యూరో :**
వెంకట్ రామిరెడ్డి వసతి గృహం కాదు ఒక విశ్వవిద్యాలయం అని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. రాజబహుదూర్ వెంకట్ రామిరెడ్డి హాస్టల్ పూర్వ విద్యార్థులు సమ్మేళం హైదరాబాద్ రెడ్డి హాస్టల్ (అబిడ్స్)నందు జరిగింది. ఇట్టి సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రాజా బహదూర్ వెంకట్ రామిరెడ్డి ముందు చూపుతో ఆనాడే మహిళా విద్యార్థుల కోసం వసతి గృహం(ఉమెన్స్ హాస్టల్) ఏర్పాటు చేసి అన్ని రంగాలలో మహిళలు రాణించాలని వారి అభివృద్ధి కోసం కృషి చేశారని,106 సంవత్సరాల క్రితం ఈ దేశాభివృద్ధినీ కొత్తపుంతలు తొక్కించాలని ముందుచూపుతో ఆలోచన చేసి మెరికల లాంటి విద్యార్థులను తయారు చేసి దేశానికి అందించిన చరిత్ర రెడ్డి హాస్టల్ కు వుందని దానికి ఆద్యుడు వెంకట్ రామిరెడ్డి అని కొనియాడారు.నేడు వస్తున్న నూతన సాంకేతిక సంస్థలతో పోటీపడి ఆధునిక పరిజ్ఞానంతో వ్యవసాయ విధానాన్ని అందించి రాబోవు తరాల కోసం ఈ సంస్థ తోడ్పడాలని కాంక్షించారు. రాజా బహదూర్ వెంకట్ రామిరెడ్డి ఒక సామాజిక వర్గాన్ని ప్రోత్సంచకుండా ప్రతిభ ఉన్న ఇతర సామాజిక విద్యార్థులను ప్రోత్సహించి వారి అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు.





# ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే భేటీ

- పలు శంకుస్థాపనలు, అభివృద్ధి అంశాలపై ప్రత్యేక చర్చ

**టీ మీడియా, డిసెంబర్ 29, వనపర్తి బ్యూరో :**
వనపర్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభాలు, శంకుస్థాపనలపై త్వరలోనే వనపర్తికి రానున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గ పరిధిలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు సంబంధించిన అంశాలతో పాటు, విద్య వైద్యం వ్యవసాయం సాగునీరు లాంటి తదితల అంశాలపై కీలకంగా చర్చించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ప్రత్యేక భేటిలో నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి పాల్గొని పార్లమెంటు పరిధిలో నిర్వహించనున్న ఉద్యోగ మేళా, రుణమేళకు సంబంధించిన అంశాలపై చర్చించారని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తి నియోజకవర్గానికి వచ్చే తేదీని త్వరలోనే ప్రకటించనున్నామని ఎమ్మెల్యే తెలిపారు.



# ప్రేమ్ లాల్‌ను పరామర్శించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 29, వనపర్తి బ్యూరో :**
హైదరాబాద్ పురాన్ పూల్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రేమ్ లాల్ లివర్ ఇన్ఫెక్షన్ తో కూకట్ పల్లి మంజు హాస్పిటల్ లో జైన్ కావడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాస్పిటల్ కు వెళ్లి ప్రేమ్ లాల్ ను పరామర్శించడం జరిగింది. డాక్టర్లతో ప్రేమ్ లాల్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకోని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రేమ్ లాల్ ను త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ధైర్యం చెప్పారు.

# బిసి పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షునిగా వనం తిరుపతయ్య యాదవ్

**టీ మీడియా, డిసెంబర్ 29, వనపర్తి బ్యూరో :**
బిసి పొలిటికల్ జెఎసి వనపర్తి జిల్లా అధ్యక్షునిగా పెబ్బేరు మండలం బునాదిపురం గ్రామానికి చెందిన వనం తిరుపతయ్య యాదవ్ ను నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాచాల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతయ్య యాదవ్ మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతానన్నారు. త్వరలో అన్ని గ్రామ, మండల కమిటీలు వేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని తెలిపారు. నాపై నమ్మక ముంచి జిల్లా బాధ్యత అప్పజెప్పిన స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, రాఘవేందర్ గౌడ్, మ్యాదరి రాజు, దేవర శివ, గౌతమ్ శంకర్, మల్లేష్ యాదవ్, వసంత చారి, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్కె 7 సోషల్ మీడియా ఇంచార్జి గా సప్ప రాజు


**టీ మీడియా, డిసెంబర్ 29, మంచిర్యాల బ్యూరో:**
మంచిర్యాల జిల్లా లో ఎంతో మంది సింగరేణి కార్మికులు ఉన్నారు వారందరికీ మేలు చేసిన పార్టీ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అనిఅప్పట్లో కోల్పోయిన వారసత్వ ఉద్యోగాలను తిరిగి ఇచ్చిన పార్టీ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అని ఆర్కె7 సోషల్ మీడియా ఇంచార్జి సప్పరాజు పేర్కొన్నాడు మళ్ళీ వచ్చే సింగరేణి ఎన్నికలలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గెలుపు కోసం తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు తనకు ఈ భాధ్యత ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.



# టెస్కాబ్ చైర్మన్‌ను కలిసిన డిసిసిబి చైర్మన్

**టీ మీడియా, డిసెంబర్ 29, వనపర్తి బ్యూరో :**
హైదరాబాద్ లోని కార్యాలయంలో టెస్కాబ్ ఛైర్మన్ రవీందర్ రావు ను మహబూబ్ నగర్ డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ఈర్లదిన్నె రంగారెడ్డి, పెబ్బేరు సింగిల్ విండో చైర్మన్ గౌని కోదండరామ్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు మాణిక్య రెడ్డి, శివప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 29, వనపర్తి బ్యూరో :**
హైదరాబాద్ చార్మినార్ గౌలిపూర కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మీ నారాయణ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి . లక్ష్మీనారాయణ చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. చిన్నారెడ్డి లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యుల బాగోగులు అడిగి

# వైభవంగా అయ్యప్ప ఇరుముడి

**టిమీడియా,డిసెంబర్ 29, కామేపల్లి :**
నలభై ఒక్క రోజుల పాటు అయ్యప్ప స్వామి కఠోర దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని వైభవంగా పూర్తి చేసుకున్నారు. ఆదివారం కామేపల్లి మండలం సాతానుగూడెం గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో వైభవంగా అయ్యప్ప స్వామి మాలధారణ భక్తుల ఇరుముడి వేడుకలును ఘనంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములు శబరి యాత్ర బయలుదేరారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషన్ డైరెక్టర్,టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి,కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ స్టీరింగ్ కమిటీ అధ్యక్షులు దమ్మలపాటి సత్యనారాయణ, కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్గుజ్జలపూడి రాంబాబు పాల్గొనిప్రత్యేక పూజలు నిర్వహించారు.





# ఆంధ్రుల ఆరాధ్య నటుడు అక్కినేని

- ఆయుర్వేద వైద్యుడు జమాల్ ఖాన్..

**టీ.మీడియా.డిసెంబర్29.చింతూరు:**
ఆంధ్రుల ఆరాధ్య అభిమాన నటుడు అక్కినేని నాగేశ్వరరావు శత వసంతాల స్వరాంజలి ఏలూరు కళాశాల సర్ సి ఆర్ ఆర్ ఆడిటోరియంలో కనుల విందుగా జరిగింది. ఘంటసాల స్వర పీఠం ఎస్ ఎం సుభాని వ్యవస్థాపక కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు. తొలుత అక్కినేని నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. జమాఖాన్ మాట్లాడుతూతెలుగు చలనచిత్ర రంగంలో నవల నాయకుడిగా ప్రేమ విషాద కథ చిత్రాలకు అభినయ రారాజుగా వెలుగొందిన పద్మ విభూషణ్ నట సామ్రాట్ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు నటించిన చిత్రాలు ఆంధ్రుల హృదయాల్లో నిలిచిపోయాయని అన్నారు. రంగస్థలం నటన నుండి ప్రారంభమైన ఆయన ప్రస్థానం వెండితెరపై ఒక వెలుగు వెలిగింది. క్రమశిక్షణకు మారుపేరుగా నిబద్ధత నిజాయితీ కి నిలువుటద్దముల నిలిచిన ఒక నటన కౌశల్యుడని అభినందించారు. ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి అశేష ఆంధ్ర ప్రజానీకానికి అభిమానిగా చలనచిత్ర రంగంలో చరితార్థులు అయినారని అన్నారు. పట్టుదల కార్యదీక్షతో ఆయన నటన రంగంలో ఎంతో ఎత్తుకు ఎదిగి లక్షలాది అభిమానుల కు చేరువ అయ్యారన్నారు. అనంతరం విశిష్ట అతిథిగా విచ్చేసిన మాజీ శాసన మండలి చైర్మన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ ఏఎన్ఆర్ అంటే ఎదురులేని నటన అని రంగస్థలం నుండి చిన్నచిన్న వినోద కార్యక్రమాలు ప్రారంభించి అనతి కాలంలోనే ఆంధ్రుల అభిమానాన్ని చూరగొన్న గొప్ప నటుడు అని అన్నారు. ఎటువంటి రాజకీయాలకు తావు లేకుండా తన కుటుంబాన్ని ఒక క్రమ పద్ధతిలో ఉంచి తాను మితవాదిగా ఉండేవారని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం జమాల్ ఖాన్ను , షరీఫ్, మరియు ఇతర అతిరథ మహారథులను ఘంటసాల స్వరపీఠం వ్యవస్థాపక కార్యదర్శి సుభహాని , మైనారిటీ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి షేక్ మాబు సుభాని, దేవరకొండ కోటేశ్వరరావు ,ఆలపాటి నాగేశ్వరరావు, రెడ్డి అప్పలనాయుడు, ఎండి మస్తానమ్మ, గారపాటి సీతారామాంజనేయ చౌదరి లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా శ్రీమతి జి నీలిమ, కార్యక్రమంలో ఆ పాత మధుర గాన రంజని కార్యక్రమంలో పలు గేయాలను వీటి అర్జున్ రావు, శ్రీమతి ఆశ ఆలపించారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా మైనారిటీ సాధికార కమిటీ కన్వీనర్ షేక్ సుభాన్. షేక్ ఇబ్రహీం, నూర్ భాషా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మస్తానమ్మ, కార్యక్రమ నిర్వహణ కమిటీ తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరుకాపు కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలి

**టీ మీడియా, డిసెంబర్ 29,కారేపల్లి :**
మున్నూరుకాపుల అభివృద్ధికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని మున్నూరు కాపుల సంఘం మండల అధ్యక్షులు గమిడి నర్సింహరావు డిమాండ్ చేశారు. ఆదివారం కారేపల్లిలో జరిగిన మండలకమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్నూరుకాపులు ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం కావటానికి సమిష్టిగా తోడ్పాటు అందించుకోవాలని ఆకాంక్షించారు. ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమని దానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సమాజాభివృద్ధిలో మున్నూరుకాపులు తమ వంతు పాత్ర పోషిస్తున్నారన్నారు. కాపుల సంక్షేమానికి కావల్సిన నిధులకు ప్రభుత్వ పెద్దలకు విన్నవించాలని తీర్మానించారు. ఈసమావేశంలో మున్నూరుకాపుల సంఘం మండల కార్యదర్శి ముత్యాల సురేష్, కోశాధికారి వాకాటి సురేష్, నాయకులు పొట్లకాయల రమేష్, తేళ్ల శ్రీనివాసరావు, కప్పెర రంగారావు, పగడాల నాగేశ్వరరావు, వరహారావు, కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# చీమలపాడు-పాపకొల్లు రహదారి పరిశీలన

- పాపకొల్లు రహదారితో మండలాల అనుసంధానం

**టీ మీడియా, డిసెంబర్ 29,కారేపల్లి :**
చీమలపాడు-పాపకొల్లు మధ్య రహదారిని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ఆదేశాలతో ఆదివారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. చీమలపాడు-పాపకొల్లు అటవీ ప్రాంత రహదారిని సొసైటీ డైరక్టర్ బానోత్ హీరాలాల్, నాయకులు మాలోత్ బన్సీలాల్, అజ్మీర ఈర్యానాయక్ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపకొల్లు రహదారితో సింగరేణి, జూలూరుపాడు మండలాల అనుసంధానం సాధ్యమవుతుందన్నారు. చీమలపాడు, పాపకొల్లు రెండు గ్రామాల మధ్య 12 కిలోమీటర్ల రహదారి ఈ ప్రాంత ప్రజల కల అని ఆ రహదారి నిర్మిస్తే వైరా నియోజకర్గంలోని మండలాల మధ్య దూరం భారం తగ్గుతుందన్నారు. ఎందరో ప్రజాప్రతినిధులు ఈ రహదారికి హామీలిచ్చి అమలు చేయలేదని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ స్వయంగా రహదారి పరిశీలించాలని తమను ఆదేశించటంతో రహదారిని పరిశీలించినట్లు నాయకులు తెలిపారు. జూలూరుపాడు మండలానికి వెళ్లాలంటే 40 కిలోమీటర్లు తిరిగి వెళ్ళాలని ఈ రహదారి నిర్మాణంతో సింగరేణి, కామేపల్లి, రఘునాథపాలెం మండలాల ప్రజలకు కొత్తగూడెం పట్టణం దగ్గర అవుతుందన్నారు. రహదారిని పరిశీలించి వీడియో కాల్ ద్వారా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌కు పరిస్థితిని వివరించినట్లు తెలిపారు. దానిపై స్పందించిన ఎమ్మెల్యే త్వరితగతిన రహదారి నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. రహదారి పరిశీలించిన వారిలో అజ్మీర వాసు, కళ్యాణ్, నాగులు, రమేష్, చంద్రగిరి నాగేశ్వరరావు, మూడు సూర్య, బాసు, బాలాజీ, దారావత్ సురేష్, బానోత్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# సీన్ రివర్స్..

- మందుబాబులు రావడం లేదట
- డిసెంబర్ నెలలో తగ్గిన 40 కోట్ల ఆదాయం



**టి మీడియా, డిసెంబర్ 29, హైదరాబాద్ బ్యూరో:**
ఆ దుకాణాలు వినియోగదారులతో నిత్యం కిటకిటలాడుతూ ఉండేవి. రద్దీని తట్టుకోలేక, ఉన్న స్టాక్ అందరికీ సర్దాలన్న లక్ష్యంతో రేషన్‌కార్డులు తేవాలన్న నిబంధన కూడా అమలు చేశారు. ఒక్క కార్డుపై ఒక్కటి మాత్రమే ఇచ్చేవారు. ఆదివారం, సెలవు రోజుల్లో అయితే రద్దీని నియంత్రించేందుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసేవారు. కానీ, ఇప్పుడు సీన్ రివర్స్ అయింది.. ఇప్పుడు ఆ దుకాణాల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదట..

తెలంగాణ-ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దుల్లోని మద్యం దుకాణాలకు ఒకప్పుడు భారీ డిమాండ్ ఉండేది. ఉమ్మడి నల్లగొండ ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాలో సరిహద్దు ప్రాంతాల్లోని మద్యం దుకాణాల కోసం ఎంతైనా వెచ్చించేవారు. ఏపీలో వైసీపీ సర్కార్ అధికారంలో ఉన్నప్పుడు మద్యం ప్రియులు నాణ్యమైన మద్యం కోసం మందుబాబులు నానా ఇబ్బందులు పడ్డారు. అక్కడ బ్రాండెడ్ మద్యం అందుబాటులో లేకపోవడంతో తెలంగాణ వైపు వచ్చేవారు. దీంతో ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాల సరిహద్దు మండలాల్లోని మద్యం దుకాణాల్లో విక్రయాలు ఎక్కువగా జరిగేవి. తెలంగాణ సరిహద్దు వైన్స్ షాపుల్లో మందుబాబుల రద్దీని తట్టుకునేందుకు రేషన్ కార్డు నిబంధనతోపాటు ఆదివారం సెలవు దినాల్లో అయితే పోలీస్ పహారా మధ్య మద్యం విక్రయాలు జరిగేవి. గతంలో రాష్ట్రంలో ఎక్కువ మద్యం విక్రయాలు జీహెచ్ఎంసీ పరిధిలో జరిగేవి. అంతకంటే ఎక్కువగా సరిహద్దు దుకాణాల్లో ఎక్కువగా మద్యం విక్రయాలు కొనసాగాయి. కానీ, ఇప్పుడు సీన్ రివర్స్ అయింది. ఏపీలో ఎన్డీఏ సర్కార్ ఏర్పడిన తర్వాత కొత్త మద్యం పాలసీని తీసుకువచ్చింది. దీంతో ఏపీలో అన్ని రకాల మద్యం బ్రాండ్లను మందుబాబులకు అందుబాటులోకి తీసుకు వచ్చింది. దీంతో ఏపీ మందు బాబులు తెలంగాణ మద్యం షాపుల వైపు కన్నెత్తి చూడడం లేదు. తెలంగాణ సరిహద్దుల్లోని మద్యం దుకాణాలన్నీ వెలవెలబోతున్నాయి. ఫలితంగా సరిహద్దుల్లోని ఆరు జిల్లాల మద్యం షాపుల్లో విక్రయాలు పడిపోయాయి. సరిహద్దుల్లోని మద్యం షాపులు ఇప్పుడు మందు బాబుల కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. ఆయా దుకాణాల్లో విక్రయాలు పెంచుకునేందుకు తెలంగాణ ఎక్సైజ్‌శాఖ చెమటోడ్చాల్సి వస్తోంది. మూడు ఉమ్మడి సరిహద్దు జిల్లాల్లోని మద్యం దుకాణాల్లో మందుబాబులు రాకపోవడంతో డిసెంబర్ నెలలో 40 కోట్ల రూపాయల ఆదాయం తగ్గిందని ఎక్సైజ్ శాఖ అధికారులు చెబుతున్నారు. దసరా, నూతన సంవత్సరం వేడుకల సమయంలోనే ఆబ్కారీ శాఖకు ఎక్కువ ఆదాయం వస్తుంది. ఈసారి సరిహద్దుల్లో కొత్త సంవత్సర ఆదాయం కూడా గణనీయంగా తగ్గనుందని భావిస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈసారి సరిహద్దు జిల్లాల్లో రూ.300 కోట్ల ఆదాయం తగ్గే అవకాశాలున్నాయని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

# శ్రీవారిమెట్టు దగ్గర టోకెన్ల దందా

**టీ మీడియా, డిసెంబర్ 29,తిరుపతి:**
శ్రీవారిమెట్టు దగ్గర దర్శనం టోకెన్ల దందా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.. అక్కడ టైమ్‌స్లాట్ దర్శన టోకెన్ల కోసం భక్తులు పడుతున్న అగచాట్లు అన్నీ ఇన్నీ కావు. గంటల తరబడి క్యూలైన్‌లో ఉన్నా దళారులకే టికెట్లు దక్కుతున్నాయని భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్రీవారిమెట్టు దగ్గర రోజూ 3 వేల టోకెన్లను జారీ చేస్తుంది టీటీడీ..ఇక్కడే దళారుల దందా మొదలవుతుంది అనేది భక్తుల ఆరోపణ.. కొందరు ఆటో డ్రైవర్లు.. తాము తీసుకువస్తున్న భక్తులకు సమయం తర్వాత వచ్చినా కూడా టోకెన్లు ఇప్పిస్తున్నారని చెప్తున్నారు. గంటల తరబడి క్యూలైన్లో ఉన్న వారిని కాదని.. దొడ్డిదారిన ఆటోవాలాలతో డీల్ చేసుకున్న వారికి టికెట్లు ఇస్తున్నారని మండిపడుతున్నారు. భక్తుల్ని కంట్రోల్ చేయడంలోనూ, క్యూలైన్‌లలో ఏర్పాట్లలోనూ చాలా లోపాలు ఉన్నాయని విమర్శిస్తున్నారు. కొందరు టీటీడీ సిబ్బంది సహకారంతో, ఇక్కడ ఆటో డ్రైవర్ల ఆగడాలు కంటిన్యూ అవుతున్నట్టు కనిపిస్తోంది. దీనిపై నిలదీసినా తమకు సరైన సమాధానం రావడం లేదనేది భక్తుల మాట. వీకెండ్‌లు, సెలవు రోజుల్లో తిరుమలకు భక్తులు పోటెత్తుతారు. శ్రీవారి మెట్టుమార్గం మీదుగా కొండకు వెళ్లేవారు కూడా ఎక్కువగానే ఉంటారు. తెల్లవారుజామునుంచే సుదూర ప్రాంతాల నుంచి వాహనాల్లో శ్రీవారి మెట్టు వద్దకు చేరుకుని నిరీక్షించినా ముందు వచ్చిన వారిని కాదని.. ఆటోల్లో వచ్చిన వారికి టికెట్లు ఎలా ఇస్తున్నారని భక్తులు ప్రశ్నిస్తున్నారు. దళారులతో ఎదురయ్యే ఇబ్బందులు ఇలా ఉంటే.. అటు తిరుమల కొండపై రద్దీ కొనసాగుతోంది. శ్రీవారి సర్వదర్శనానికి 20 గంటల సమయం పడుతోంది.. క్యూలైన్ యంబిసి వరకు ఉంటోంది. శనివారం శ్రీవారిని 78 వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నారు. హుండీ ఆదాయం 3 కోట్ల 45 లక్షలు ఉంది.






# కరెంటు కట్ చేసిన విద్యుత్ శాఖ

- అవేదన వ్యక్తం చేస్తున్న ప్రజలు

**టీ మీడియా, డిసెంబర్ 29,అశ్వారావుపేట:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం నాచారం గ్రామం హారిజనవాడలో సుమారు 30 నుంచి 40 కుటుంబాలకు కరెంట్ బిల్లు కట్టలేదని నేపంతో కరెంటు కట్ చేసిన విద్యుత్ శాఖ అధికారులు,విషయం తెలుసుకున్న ఆదివాసి నాయకులు వారికి మద్దతు తెలిపారు,వారు మాట్లాడుతూ ఎంతో ఇష్టంతో కాంగ్రెస్ ప్రభుత్వంనీ ఓట్లేసి గెలిపించుకున్న తర్వాత చీకట్లో బతకాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అని,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించుకుంటే కరెంటు ఉచితంగా వస్తుందని ఉద్దేశంతో నా దళితులు...నా ఆదివాసీలు..నా బీసీ లు ఓట్లు వేసి గెలిపించుకోవడం జరిగిందని,ఈరోజు కనీసం జాలి దయా లేకుండా కొంత డబ్బులు కడతాం..కొంతకాలం టైం ఇవ్వండి అని బ్రతిమిలాడిన కూడా ఇనకుండా విద్యుత్ శాఖ అధికారులు వివక్ష చూపుతూ కరెంట్ కట్ చేసి వెళ్లిపోవడం జరిగినది,వాళ్ళని అంధకారంలో వేయడం ఎంతవరకు కరెక్ట్ అని,పిల్ల జల్లలతో,పేషెంట్లతో పొద్దున్నుంచి ఇబ్బంది పడుతూ ఉన్నారు. తక్షణమే అధికారులు స్పందించి కరెంట్ కలెక్షన్ ఇవ్వాలని తంబల్ల రవి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బండారు సూర్యనారాయణ,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 29, వనపర్తి బ్యూరో :**
దండు మైలారం శివాలయంలో జరిగిన సాయికిరణ్ అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న ఐపీపీసీ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డిని అయ్యప్ప స్వామి భక్తులు శాలువాతో ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో సాయి నికేష్ రంగారెడ్డి యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, తదితరులు పాల్గొన్నారు.



## యూనిఫాంలు అందజేసిన ఎమ్మెల్యే వాకిటి

**టీ మీడియా, డిసెంబర్ 29, మక్తల్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సిఎం కప్ పోటీల్లో భాగంగా నారాయణ పేట జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి కి సెలెక్ట్ అయిన 245 మంది విద్యార్థినీ విద్యార్థులకు తన సొంత నిధులతో యూనిఫాంలు అందజేసి మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా" వాకిటి శ్రీహరి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేయబడుతాయి అని అన్నా కార్యక్రమంలో %దీఖ=% ఫౌండర్ బాలకృష్ణ రెడ్డి గారు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నల్గొండపై 5 గోల్స్ తో మహబూబ్ నగర్ జట్టు విజయం

**టీ మీడియా, డిసెంబర్ 29, వనపర్తి బ్యూరో :**
రాష్ట్రస్థాయి సీఎం కప్ హాకీ టోర్నమెంట్లో మూడవరోజు నల్గొండ జిల్లా పై మహబూబ్ నగర్ జిల్లా హాకీ జట్టు 5 గోల్స్ చేసి ఘన విజయం సాధించింది. ఈ సీఎం కప్ నిర్వహించడం వల్లపల్లెల నుండి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న కృషి అద్భుతమైనదని క్రీడాకారులు తెలిపారు. అలాగే వనపర్తి హాకీ కి పుట్టినిల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మహబూబ్ నగర్ క్రీడాకారులలో అధిక శాతం వనపర్తి జిల్లా క్రీడాకారుల కృషి తెలంగాణ రాష్ట్ర హాకీ జాయింట్ సెక్రటరీ బొలమోనీ కుమార్ ప్రోత్సాహం సీనియర్ క్రీడాకారుల సలహాలు సూచనలతో ముందుకు సాగుతున్నామని క్రీడాకారులు తెలుపుతూ అదేవిధంగా వనపర్తి లో హాకీ ఆస్ట్రో టర్ఫ్ క్రీడాకారులకు అందుబాటులో నిర్మించినట్లయితే ఇండియా టీంకు ఆడగలిగే ప్రతిభ జిల్లా క్రీడాకారులకు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాకీ మహబూబ్ నగర్ జిల్లా కోచ్ మన్యం యాదవ్, కోశాధికారి నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి వితరణ

**టీ మీడియా, డిసెంబర్ 29,కారేపల్లి :**
కారేపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయానికి ఖమ్మం పట్టణానికి చెందిన నూతలపాటి నాగేశ్వరరావు రూ.5016 వితరణ చేశారు. ఆదివారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు దాత అందజేశారు. ఆలయం నిర్మాణ త్వరితగతిన పూర్తి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వహణ కమిటీ సభ్యులు తుమ్మోజు రామ్మూర్తి, వేములూరి కోటాచారి, పోలోజు రామాచారి, గుండోజు కృష్ణయ్యాచారి తదితరులు పాల్గొన్నారు.






## సేంద్రియ ఎరువులతోనే భూసార పరిరక్షణ

- అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శ్యాంసుందర్

**టీ మీడియా,డిసెంబర్ 29,కామేపల్లి :**
సేంద్రియ ఎరువుల వాడ కంతో భూసార పరిరక్షణతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులను అందించవచ్చని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (హైదరాబాద్) శ్యాంసుందర్ అన్నారు. మారుతి అగ్రోటెక్ అండ్ ఫెర్టిలైజర్స్ అన్నదాత కంపెనీ 8 వ వార్షికోత్సవం కామేపల్లి మండలం పండితాపురంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...ప్రతి ఒక్కరూ భూమిని,భూసారాన్ని కాపాడుకోవాలని అందుకు సేంద్రియ ఎరువుల వినియోగంతోనే సాధ్య మవుతుందన్నారు. కంపెనీ చైర్మన్ ఎ.సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు సేంద్రియ ఎరువులను వాడి అధిక దిగుబడిని సాధించి ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. రైతుల అభ్యున్నతే ప్రధమ కర్తవ్యం గా భావించి వ్యవసాయ రంగంలో నిపుణులైన శాస్త్రవేత్తలతో సేంద్రియ ఎరువులను తయారు చేస్తున్నామని తెలిపారు. అనంతరం నూతన సంవత్సరం క్యాలెండర్లు డైరీలను ఆవిష్కరించారు. పలువురు రైతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఎం తమ్మిశెట్టి శ్రీనివాసరావు, ఏబీఎం రాంబాబు,గ్రూప్ లీడర్లు నాగబాబు వీరభద్రం,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు

- పోలీసులు ఆకస్మిక తనిఖీలు

**టి మీడియా,డిసెంబర్ 29,హైదరాబాద్:**
న్యూ ఇయర్ జోష్ మొదలైంది.. దీంతో పోలీసులు అలర్ట్ అయ్యారు.. హైదరాబాద్‌లోని బార్ అండ్ రెస్టారెంట్స్, పబ్స్, హోటల్స్‌లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు.. నూతన సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు తనిఖీలు చేస్తున్నారు.. నార్కోటిక్, ఎక్సైజ్, ఎస్ఓటీ, మాదాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీలు జరుగుతున్నాయి. బార్లు, పబ్‌ల లైసెన్స్‌లు తనిఖీ చేస్తున్న పోలీసులు.. పలు సూచనలు చేస్తున్నారు.. ఎప్పటివరకు అనుమతులు ఉన్నాయి.. ఎలాంటి రక్షణ సౌకర్యాలు ఉన్నాయి.. తదితర వివరాలను పోలీసు అధికారులు పరిశీలిస్తున్నారు.. డాగ్ స్క్వాడ్ తో ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టిన పోలీసులు.. పలు కీలక ఆదేశాలిచ్చారు. బార్లు, పబ్‌లలో గంజాయి, డ్రగ్స్ సరఫరా చేస్తే కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.. అలాగే.. బార్లు, పబ్‌ల్లోకి మైనర్లను అనుమతిస్తే కేసులు పెడతామని పోలీసులు పేర్కొన్నారు.. సౌండ్ పొల్యూషన్‌తో పాటు సౌండ్ ప్రూఫ్ కూడా మెయింటైన్ చేయాలని పబ్ యజమానులకు ఆదేశాలిచ్చారు.. డ్రగ్స్, గంజాయి సహా ఇతర మత్తు పదార్థాలు అనుమతిస్తే కఠిన చర్యలు ఉంటాయని.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు విధించారు హైదరాబాద్ పోలీసులు.. జూబ్లీహిల్స్‌లో 30పబ్‌లలో మాత్రమే న్యూఇయర్ వేడుకలకు అనుమతి ఇచ్చారు. 4 పబ్‌లలో న్యూఇయర్ వేడుకలకు అనుమతి నిరాకరించారు. గతంలో జరిగిన గొడవల కారణంగా ఆ పబ్‌లలో వేడుకలకు నో చెప్పారు. అనుమతి ఇచ్చిన పబ్‌లలో కూడా అర్ధరాత్రి ఒంటిగంటలోపు వేడుకలు ముగించాలని పోలీసులు ఆదేశించారు.




## కెమికల్ ఫ్యాక్టరీలో గ్యాస్ లీక్..

- విషవాయువు పీల్చి నలుగురు మృతి..

**టీ మీడియా,డిసెంబర్ 29,భరూచ్:**
గుజరాత్‌లోని భరూచ్ జిల్లాలో విషాద సంఘటన చోటు చేసుకుంది. దహేజ్‌లో ఓ రసాయన కర్మాగారంలో విష వాయువు లీకేజీ కారణంగా నలుగురు కార్మికులు మృతిచెందారు. దహేజ్ ప్రాంతంలోని గుజరాత్ ఫ్లూరో కెమికల్స్ ఫ్యాక్టరీ ప్రొడక్షన్ యూనిట్ లో ఈ ప్రమాదం జరిగింది. వాయువులు వెళ్లే ఒక పైప్‌లైన్‌కు రంధ్రం పడటంతో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు నిపుణులు గుర్తించారు. వాయువును పీల్చిన వెంటనే నలుగురు కార్మికులు స్పృహ కోల్పోయారు. వారిని గుర్తించిన ఇతర సిబ్బంది.. ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. తర్వాత కొద్ది సేపటికే నలుగురు చనిపోయారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ జరుగుతోంది..ఈ మేరకు దహేజ్ పోలీస్ స్టేషన్ అధికారి మాట్లాడుతూ..కార్మికులను భరూచ్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ముగ్గురు కూలీలు మృతి చెందారు. నాలుగో కూలీ ఉదయం 6 గంటలకు మృతి చెందాడు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఘటనపై విచారణ కొనసాగుతోందని చెప్పారు. ఈ ఘటనకు సంబంధించి గుజరాత్ ఫ్లోరోకెమికల్స్ లిమిటెడ్ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. ఈ ఘటనపై స్థానికుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. కంపెనీ నిర్లక్ష్యానికి కారణమని ప్రజలు ఆరోపిస్తూ, బాధిత కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.



# ఉమ్మడి మెదక్ జిల్లాలో విషాదం

- ఒకే రోజు ఇద్దరు కానిస్టేబుల్స్ ఆత్మహత్య

**టీ మీడియా, డిసెంబర్ 29,మెదక్:**
ఉమ్మడి మెదక్ జిల్లాలో ఒకే రోజు ఇద్దరు కానిస్టేబుల్ల్ ఆత్మహత్య చేసుకోవడం పోలీస్ వర్గాలను షాక్‌కి గురి చేశాయి. ఇద్దరు పోలీస్ కానిస్టేబుళ్లు ఒకే రోజు ఆత్మహత్య చేసుకోవడంతో జిల్లా వ్యాప్తంగా పెద్ద చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళ్తే సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాలకుంట కాలనీలో ఏఆర్ కానిస్టేబుల్ బాలకృష్ణ ఆత్మహత్య చేసుకున్న సంఘటన కలకలం రేపింది. భార్య మానసతో పాటు తన ఇద్దరు పిల్లలు యశ్వంత్ (11,) ఆశిరిత్ (9) పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేశారు. అనంతరం తాను రూమ్‌లోకి వెళ్లి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు బాలకృష్ణ.. ఈ ఘటనలో భార్య మానసతో పాటు, ఇద్దరు పిల్లలు బయటపడ్డారు. ప్రస్తుతం ఇద్దరికీ సిద్దిపేట గవర్నమెంట్ హాస్పిటల్‌లో ట్రీట్మెంట్ జరుగుతుంది. కానిస్టేబుల్ బాలకృష్ణ అప్పుల బాధతోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు బంధువులు తెలిపారు. ఇటీవలే కొత్త ఇల్లు కొనుగోలు చేయగా 14 లక్షల అప్పు అయ్యిందని, మిగతా అప్పులు కూడా పెద్ద మొత్తంలో ఉండటంతో ఆత్మహత్య చేసుకున్నట్లు సూసైడ్ నోట్ దొరికినట్లు సమాచారం. కాగా తనతో పాటు తన కుటుంబం మొత్తం చనిపోవాలని భావించాడు కానిస్టేబుల్ బాలకృష్ణ.. అందుకే ముందుగా పురుగుల మందు తెచ్చి తన భార్యతో పాటు, ఇద్దరు పిల్లలకు కూడా మంచినీళ్లలో పోసి ఇచ్చాడు. అయితే ఆ పురుగుల మందు పనిచేయలేదని గ్రహించిన కానిస్టేబుల్ బాలకృష్ణ ఓ రూమ్‌లోకి వెళ్లి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బాలకృష్ణ ప్రస్తుతం సిరిసిల్ల జిల్లాలో ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. బాలకృష్ణ సొంత గ్రామం సిరిసిల్ల జిల్లా లింగన్నపేట.. 17వ బెటాలియన్ చెందిన కానిస్టేబుల్ బాలకృష్ణ మృతిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు సిద్దిపేట వన్ టౌన్ పోలీసులు.. ఇక మరో కానిస్టేబుల్ కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. మెదక్ జిల్లా కొల్చారం పోలీస్ స్టేషన్ క్వాటర్స్ ఆవరణలో హెడ్ కానిస్టేబుల్ సాయి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గుంటూరు జిల్లాకు చెందిన సాయి కుమార్ కి, సంగారెడ్డి జిల్లా జోగిపేటకు చెందిన లక్ష్మితో వివాహం జరగడంతో మెదక్ జిల్లాలోని నర్సాపూర్ ప్రాంతంలో సుదీర్ఘ కాలం పనిచేయడంతో నర్సాపూర్ పట్టణంలో ఇల్లు నిర్మించుకొని గత కొన్ని సంవత్సరాలుగా నర్సాపూర్‌లో నివసిస్తున్నాడు. కాగా హెడ్ కానిస్టేబుల్ సాయి నర్సాపూర్‌లో చాలా మందికి వడ్డీకి డబ్బులు ఇచ్చేవాడు. ఈ నేపథ్యంలోనే నర్సాపూర్‌లో ఒక హోటల్ నడిపిస్తున్న మహిళకు,హెడ్ కానిస్టేబుల్ సాయికి పరిచయం ఏర్పడి అది కాస్తా వివాహేతర సంబంధనికి దారి తీసింది. ఈనేపథ్యంలోనే ఆ మహిళకు కూడా పెద్ద మొత్తంలో డబ్బు ఇచ్చాడని, తిరిగి తన డబ్బులు తనకు కావాలని అడగగా ఆ మహిళ భర్త, హెడ్ కానిస్టేబుల్ సాయి తమను వేధిస్తున్నాడని నర్సాపూర్ పోలీసులకు పిర్యాదు చేసినట్లు సమాచారం. దీనితో తన పరువు ఎక్కడ పోతుందో అనే అవమానంతో ఉదయం వాకింగ్ వెళ్లి వచ్చి, తన ఇంట్లో వారికి ఫోన్ చేసి చెట్టుకి హెడ్ కానిస్టేబుల్ సాయి ఉరి వేసుకున్నడు.





## 2న కోటమైసమ్మ తల్లి హుండీ లెక్కింపు

**టీ మీడియా, డిసెంబర్ 29,కారేపల్లి :**
కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లిలోని శ్రీ కోటమైసమ్మ తల్లి ఆలయ హుండీ లెక్కింపును జనవరి 2న నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, ఈవో కే.వేణుగోపాలాచార్యులు తెలిపారు. హుండీతో పాటు భక్తులు చెల్లించిన మొక్కుబడులు, కానుకలను లెక్కింపు జరుగుతుందన్నారు. దేవాదాయశాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో జరుగు హుండీ లెక్కింపులో భక్తులు ,ఆలయ నియమ నిబంధనలు పాటించి పాల్గొనవచ్చని తెలిపారు.

## నరాటి చంద్రమోహన్ కు గానకోకిలఅవార్డు

**టి మీడియా,డిసెంబర్ 29, కామేపల్లి :**
ఖమ్మం జిల్లాకు చెందిన సామాజిక సేవకుడు,రాష్ట్ర స్థాయి జానపద కళాకారుడు నరాటి చంద్రమోహన్ ఈ ఏడాదికి గాను ఉత్తమ కళాకారుడిగా సన్మానం అందుకున్నారు. ఉత్తర తెలంగాణా పీపుల్స్ మూవెంట్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏటా.. సామాజిక,కళా రంగాల్లో విశిష్ట సేవ చేసిన వారికి అందించే.. వార్షిక పురస్కారం ఈ ఏడాది నరాటి చంద్రమోహన్ ను వరించింది. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలో సంస్థ ఆధ్వర్యంలో..మాజీఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి చేతుల మీదుగా..చంద్రమోహన్ కు పురస్కారం అందజేశారు. కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామానికి చెందిన చంద్రమోహన్ గత 25 సంవత్సరాలుగా..వివిధ కళా రూపాలు,సామాజిక కార్యక్రమాల ద్వారా మహిళా సంక్షేమం,స్త్రీ విద్య,మూఢ నమ్మకాలపై చైతన్యం,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేస్తున్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వంచే ఎన్నో పురస్కారాలతో పాటు,మండల ఉత్తమ కళాకారుడి గా 2015 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చంద్రమోహన్ అందుకోవడం విశేషం.



## గోడను ఢీకొట్టి పేలిపోయిన విమానం

వెళ్లి ముందున్న కాంక్రీటు గోడను బలంగా ఢీకొంది. దీనితో ఇంధనం ఒక్కసారిగా మండి పేలుడు సంభవించి భారీగా మంటలు వ్యాపించాయి.

**రెండో ప్రయత్నంలో**

ప్రమాదం జరిగిన వెంటనే అక్కడకు చేరుకున్న 32 అగ్ని మాపక ట్రక్కులు, హెలికాప్టర్లు మంటలను అదుపుచేశాయి. ప్రమాదంలో విమానం మొత్తం కాలిపోగా, ఇద్దరు విమాన సిబ్బంది మినహా మిగతా అందరూ చనిపోయినట్లు దక్షిణ కొరియా ప్రభుత్వం తెలిపింది. ప్రమాదానికి ముందు కూడా ఒకసారి విమానాన్ని ల్యాండ్ చేసేందుకు పైలట్ యత్నించి విఫలమైనట్లు విమానాశ్రయం అధికారులు తెలిపారు. రెండో ప్రయత్నంలో ఈ ఘోర ప్రమాదం జరిగినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతానికి ముయాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానాల రాకపోకలను రద్దు చేసినట్లు తెలిపారు.

**పక్షుల గుంపు ఢీకొట్టడమే కారణమా?**

థాయ్‌ల్యాండ్ రాజధాని బ్యాంకాక్ నుంచి దక్షిణ కొరియా వస్తుండగా ప్రమాదం జరిగినట్లు ఆ దేశ విమానయాన శాఖ తెలిపింది. దేశంలోని అతి దిగ్భ్రాంతికర విమాన ప్రమాద ఘటనల్లో ఇదీ ఒకటని ప్రకటించింది. విమానం ముందు చక్రం తెరుచుకోకపోవడానికి గల కారణాలపై విచారణ చేస్తున్నట్లు తెలిపింది. పక్షుల గుంపును ఢీకొట్టడం వల్ల ఈ సమస్య తలెత్తిందా? అని అనుమానం వ్యక్తమవుతున్నాయి. ఘటనపై పలు దేశాలు విచారం వ్యక్తం చేశాయి. మృతుల కుటుంబాలకు దక్షిణ కొరియా ప్రభుత్వం సానుభూతి తెలిపింది. బాధితులకు అండగా ఉంటామని ప్రకటించింది. కజకిస్థాన్‌లో అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్ విమాన ప్రమాదంలో 38 మంది దుర్మరణం పాలై, వారం కూడా కాకముందే ఈ ప్రమాదం చోటు చేసుకోవడం గమనార్హం.